


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 27 డిసెంబర్ 2024 11 పేజీలు


## పెరిగిన నేరాలు..

# తగ్గిన రోడ్డు ప్రమాదాలు

- ఈ ఏడాది 5 వేల 9 వందల 19 కేసులు
- ఆన్లైన్ మోసాల బాధితులు ఫిర్యాదు చేయండి
- టాప్‌లో జగిత్యాల టౌన్, బీర్పూర్‌లో అత్యల్పం
- వార్షిక నివేదికను వెల్లడించిన ఎస్పీ అశోక్‌కుమార్

2లో..

సూర్య జగిత్యాల ప్రతినిధి



## కరీంనగర్ - కామారెడ్డి ప్రధాన రహదారిపై

# రోడ్డు ప్రమాదం

- ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు
- ఒకరి మృతి... ముగ్గురికి తీవ్ర గాయాలు

సూర్య బోయినపల్లి

2లో..



మృతురాలు (ఫైల్ ఫోటో)



## శాంతిభద్రతలకు విఘాతం

# కలిగించే వారిపై కఠిన చర్యలు

- ఎస్పీ అఖిల్ మహాజన్
- వేములవాడ పీఎస్ ఆకస్మిక తనిఖీ



సూర్య వేములవాడ

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాజన్న దర్శనం కోసం నిత్యం వేలాది మంది భక్తుల, వాహనాలు వేములవాడకి వస్తుంటాయని, వాటిని దృష్టిలో ఉంచుకోని ట్రాఫిక్ అంతరాయం కల్గకుండా పకడ్బందీగా ట్రాఫిక్ క్రమబద్ధీకారణకు చర్యలు తీసుకోవాలని(మిగతా 2లో)

## నేటి నుంచి సీఎం కప్

# రాష్ట్రస్థాయి జూడో పోటీలు

2లో..

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- 27 నుంచి 29 వరకు జరుగనున్న పోటీలు
- 33 జిల్లాల నుంచి క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్‌లు, రెఫరీలు రాక
- ఏర్పాట్లు పరిశీలించిన డీవైఎస్ఓ, ఒలంపిక్, జూడో సంఘాల బాధ్యులు



# సీనియర్ సిటిజెన్లకు ప్రభుత్వం భరోసానిచ్చింది



- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సూర్య- కోరుట్ల

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తల్లిదండ్రుల,వృద్ధుల పోషణ సంక్షేమ చట్టాన్ని పకడ్బందీగా అమలుకు చర్యలు (మిగతా 2లో)

# దోచుకున్న భూములను ప్రభుత్వానికి అప్పగించాలి

- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి

సూర్య సిరిసిల్ల టౌన్

సిరిసిల్ల ప్రాంతంలో ప్రభుత్వ భూమిని దోచుకొని, దాచుకున్న నాయకుల నుంచి తిరిగి ప్రభుత్వానికి అప్పజెప్పే విధంగా స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ప్రత్యేక చొరవ(మిగతా 2లో)



# పెరిగిన నేరాలు... తగ్గిన రోడ్డు ప్రమాదాలు.

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలో గత సంవత్సరం కంటే వివిధ రకాల నేరాల కేసుల సంఖ్య పెరిగినప్పటికీ శాంతిభద్రత విషయంలో జిల్లాలో పరిస్థితిలు అదుపులో ఉన్నాయని ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి పోలీసు శాఖ పనితీరు, తీరు చెన్నులను, కేసుల విషయంలో సాధించిన పురోగతి వార్షిక నివేదికను వెల్లడించారు. జిల్లాలో 2023లో 4 వేల 999 కేసులు నమోదైతే, ఈ ఏడాది 5 వేల 9వందల 19 కేసులు నమోదయ్యాయని అన్నారు. అత్యధికంగా జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో 791 కేసులు నమోదు కాగా, అతి తక్కువగా బీర్‌పూర్ స్టేషన్‌లో 120 కేసులు నమోదైనట్లు వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా 28 హత్య కేసులు నమోదయ్యాయని వివరించారు. హత్యాచారా కేసులు గతం కంటే తగ్గాయని ఈ ఏడాది 40 కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు గతేడాది కంటే తగ్గి ఈ ఏడాది 451 కేసులు నమోదైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఎస్పి సమాధానం ఇచ్చారు. జిల్లాలో సైబర్ నేరాలను అదుపు చేసేందుకు పోలీస్ శాఖ అనేక చర్యలను చేపట్టినట్లు వెల్లడించారు. ఆన్లైన్ మనీ మోసాలకు పాల్పడుతున్న వారిని గుర్తించామని వారిపై ఇప్పటికే కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు వెల్లడించారు. ఇంకా ఎవరైనా ఆన్లైన్ మోసాల బారిన పడి నష్టపోయినట్లు, మోసాలకు గురి అయితే వారు వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ కోరారు. 100 డయల్ సమాచార వ్యవస్థ పటిష్టంగా నిర్వహిస్తున్నామని బాధితులు ఎవరైనా ఫోన్ చేసిన వెంటనే పది నిమిషాల లోపు సంఘటన స్థలానికి చేరుకొని తమ శాఖ సిబ్బంది సహాయ కార్యక్రమాలు అందిస్తున్నట్లు ఎస్పి వెల్లడించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2000 మంది నిరుద్యోగులకు పలు కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్యోగమేళాను నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంవత్సర కాలంగా పలు సేవా కార్యక్రమాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎస్పి వెల్లడించారు. ఈ సమావేశంలో జగిత్యాల డిఎస్పి రఘు చందర్, మెట్పల్లి డి.ఎస్.పి రాములు, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, జగిత్యాల పట్టణ సీఐ వేణుగోపాల్, రూరల్ సీఐ కృష్ణారెడ్డి, మల్యాల సిఐ నీలం రవి, ధర్మపురి సిఐ, ఎస్ఐలు పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





## సీనియర్ సిటిజెన్లకు ప్రభుత్వం భరోసానిచ్చింది

(మొదటి పేజి తరువాయి)

చేపట్టిందని వేములవాడ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని జీ.ఎస్.గార్డెన్స్ లో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన సీనియర్ సిటీజేన్స్ పిలుపు ప్రారంభ మాస పత్రికలను వేములవాడ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తం గా కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి రెవెన్యూ డివిజన్ లో ఆర్డీవో ల ఆధ్వర్యంలో ట్రిబ్యునల్స్ ద్వారా నిరాదరణకు గురైన తల్లిదండ్రులైన వృద్ధుల కేసులను సత్వరంగా పరిష్కరిస్తున్నారని పేరొ్కన్నారు. జగిత్యాల జిల్లాలో వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పోషించా ల్సిన పిల్లలు నిరాదరిస్తున్న సందర్భాల్లో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో వారి సంఘ ప్రతినిధులు చేస్తున్న సేవలను ప్రభుత్వ విప్ అభినందించారు. వృద్ధులైన తల్లిదండ్రుల్లో చైతన్యం కోసం హరి ఆశోక్ కుమార్ ప్రత్యేకంగా అసోసియేషన్ఆధ్వర్యంలో సీనియర్ సిటీజేన్స్ పిలుపు మాస పత్రికను ప్రారంభించడము,అవగాహన సదస్సులు నిర్వహించడం ఆదర్శనీయమన్నారు.సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఉపాధ్యక్షులు పి.హనుమంత రెడ్డి,ఎం.డి.యాకూబ్,కోరుట్ల అధ్య క్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్ , పుప్పాల ప్రభాకర్,టీ ఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి,అసోసియేట్ అధ్యక్షుడు ఎండి.మహమూద్,సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిపై కఠినచర్యలు

(మొదటి పేజి తరువాయి)

అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.స్టేషన్ పరిధిలోని నాంపల్లి, నంది కమాన్, తిప్పాపూర్ బస్టాండ్, కోరుట్ల బస్టాండ్ వంటి కొన్ని ముఖ్య ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలపై నా దృష్టికి రావడం జరిగిందని ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు,పట్టణ పరిధిలో పలు జంక్షన్ లలో ఉన్న రోడ్డు సంబంధిత ఇబ్బందులను ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఆయా ప్రాంతాల్లో అందరితో కలిసి ముందుకు వెళ్లి ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేయడం జరుగుతుదని, ప్రస్తుతం ఆర్ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో కొత్తగా సిబ్బందిని కేటాయించి ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. స్టేషన్ పరిధిలో పకడ్బందీగా విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టిపెట్టి క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేస్తూ వేములవాడ పట్టణ పరిధిలో స్పెషల్ టీం ఏర్పాటు చేయడంతో పాటు 5మందితో యాక్షన్ టీం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా పట్టణ పరిధిలో 12 లోకేషన్లు గుర్తించి ప్రతి గంటకు ఒకసారి అక్కడి పరిస్థితులను పరిశీలిస్తూ నిరంతరం భద్రత చర్యలను చేపట్టడం జరుగుతుందన్నారు.పట్టణ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, రౌడీ షీటర్లు హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్ఐ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టేటస్ కో ఉన్నా అక్రమంగా చొరబడి నిర్మాణాలను కూల్చారు

### -అశోక టాకీస్ లీజ్ హెూల్డర్ వేముల అశోక్ -తెలుగు షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్ అసోసియేషన్ మద్దతు

**3 సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ హైకోర్టు నుండి ఓల్డ్ అశోక టాకీస్ కు సంబంధించిన స్థలం విషయంలో స్టేటస్ కో ఆర్డర్ ఉన్నప్పటికీ కొంతమంది దుండగులు తమ నిర్మాణాలను కూల్చివేశారంటూ ఆ టాకీస్ లీజ్ హెూల్డర్, యూట్యూబ్ స్టార్ వేముల అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం తెలుగు షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్ అసోసియేషన్ ప్రతినిధ్ఁలు ఓల్డ్ అశోక టాకీస్ కూల్చివేతలను సందర్శించి, వేముల అశోక్ కు అండగా తాము ఉంటామని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది ప్రైవేటు వ్యక్తులు థియేటర్ స్థలంలో ఉన్న వృక్షాలను తెగ్గొట్టి, జెసిబి, బ్లేడ్ ట్రాక్టర్ తో చదును చేపించడం పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు. సింగరేణి, రెవెన్యూ, మున్సిపాలిటీ వారు కాకుండా మధ్యలో ప్రైవేటు వ్యక్తుల పెత్తనం ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు. ఓల్డ్ అశోక థియేటర్ స్థలంలో మల్టీప్లెక్స్ కడదామని ముందుకు వచ్చిన వేముల అశోక్ కు సహకరించకుండా కబ్జా చేయాలనే దూరాలోచ నతో ఈ యొక్క థియేటర్ ను కూల్చి వేసినట్లు ప్రస్ఫుటంగా కనిపిస్తుందని తెలుగు షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు. అశోక్ కు సంబంధించిన కూలర్ షాపును కూడ కూల్చివేయడం సరికాదని, వేముల అశోక్ పూర్తిస్థాయిలో న్యాయం జరిగేంత వరకు తాము అతనికి అండగా ఉంటామని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడ తామని వారు హెచ్చరించారు. థియేటర్ ను సందర్శించిన వారిలో తెలుగు షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు బాడుకోలు దేవేందర్ రెడ్డి, గన్నవరం సుదర్శన్, మడుపు శ్రీనివాస్, నిమ్మల శ్రీనివాస్, జవాజి సునీత, తాడూరి మధుకర్, శ్రీరామోజీ మధు, విశ్వజ్ఞచారి, కొమ్మ కుమార్, కొల్లూరి ప్రసాద్, తోట మహేష్, పున్ని పాదం, మంచిర్యాల్ మల్లన్న, శ్రీనివాస చారి, గంగుల రాజేష్, గంగుల సత్యవతి, రామచంద్రన్ పటేల్, తాండ్ర సంజీవరాజు, అంజిబాబు, రామా రావు, ఎండి ఆసిఫ్, జేవిరాజు, ఎండి. ఫిరోజ్, పిఎన్.పటేల్, పి.గురుమూర్తి ఉన్నారు.



## కరీంనగర్ - కామారెడ్డి ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం..

**సూర్య బోయినపల్లి**

కరీంనగర్ - కామారెడ్డి రహదారిలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.బోయినపల్లి మండలం వెంకట్రావు పల్లి వద్ద జరిగిన ప్రమాదంలో మహిళ మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. కరీంనగర్ జిల్లా మహత్మనగర్ చెందిన పోలవేణి మంగ(52) మృతి చెందగా మాశెట్టి అశోక్, మాశెట్టి అహల్య, పోలవేణి గట్టు బాబులు గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. సంఘటన స్థలికి బోయినపల్లి పోలీసులు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. క్షతగాత్రులను 108 లో ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బోయిన్పల్లి ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

## నేటి నుంచి సీఎం కప్ రాష్ట్రస్థాయి జూడో పోటీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా క్రీడా శాఖ, ఒలంపిక్ సంఘం సంయుక్త నిర్వాహణలో కరీంనగర్ లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నేటి నుంచి మూడూ రోజుల పాటు సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి జూడో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సీఎం కప్ రాష్ట్రస్థాయి జూడో పోటీలకు కరీంనగర్ ఆతిథ్యం ఇవ్వనుండగా 33 జిల్లాల నుంచి క్రీడాకారులు, కోచ్, మేనేజర్, రెఫరీలు రానున్నారు. సుమారుగా 594 మంది క్రీడాకారులు హాజరుకానుండగా 132 మంది కోచ్, మేనేజర్‌లు, 20 మంది రెఫరీలు రానున్నారు. మొత్తంగా రాష్ట్ర పోటీలకు సుమారు 800 మంది అథ్లెట్స్ హాజరుకానున్నారు. ఏర్పాట్లు పరిశీలించినడీవైఎస్ఓ, ఒలంపిక్, జూడో సంఘాల భాద్యులు కప్ రాష్ట్రస్థాయి జూడో పోటీలకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం కరీంనగర్ లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, మానేరు విద్యాసంస్థల అధినేత, రాష్ట్ర జూడో సంఘం ఉపాధ్యాక్షులు కడారి అనంతరెడ్డి, జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యాక్షులు తుమ్మల రమేశ్ రెడ్డిలు పరిశీలించారు. జూడో మ్యాచ్‌లు జరిగే మ్యాట్ ఏరీనా నుంచి మొదలుకొని క్రీడాకారుల వసతి, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడ ుతూ సీఎం కప్ రాష్ట్రస్థాయి జూడో పోటీలను అందరి సహకాం్ంతో అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలకు సంబంధించిన ఏర్పా ట్లను అన్ని పూర్తి చేసినట్లు, క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలుగకు ండా క్రీడాపాఠశాలలో ఏర్పాట్లు చేశామన్నారు. మ్యాచ్‌లకు సంబంధించిన రెండు కోర్టులను సిద్ధం చేసినట్లు తెలిపారు. బాలబాలికలకు వేరు వేరు గా వసతిని ఏర్పాటు చేశామన్నారు. నేడు ఉదయం 11 గంటల కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో ప్రారంబవేడుకలు, 29న మధ్యా హ్నం క్రీడా పాఠశాలలో ముగింపు వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రారంబ, ముగింపు వేడుకలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రనిధులు, ఉన్నత అధికారులు, హాజరుకానున్నట్లు తెలిపారు. తెలం గాణ ఒలంపిక్ సంఘం సభ్యులు సిలివేరి మహేందర్, క్రీడా పాఠశాల కోచ్‌లు, పవన్, సాయిరాం యాదవ్, శ్యామ్, సన్నీబాబు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## దోచుకున్న భూములను ప్రభుత్వానికి అప్పగించాలి

(మొదటి పేజి తరువాయి)

చూపాలని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ ప్రజల మన్నల్ని పొంద ుతున్నామని మరోవైపు పౌర హక్కుల్ని ప్రజల శ్రేయస్సును కాపాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని అన్నారు. అప్పుల రాష్ట్రంగా చేసిన తెలంగాణను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింప చేస్తున్నాడని అన్నారు.ధరణి పేరిట బీఆర్ఎస్ నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరించాలని,సిరిసిల్ల ప్రాంతంలో బిఆర్ఎస్ నాయకుల భూభాగోతంపై విలేకరులు కథనాలు రాస్తున్నారని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ వారి నాయకుల కబంధ హస్తాల్లో ఉన్న ప్రభుత్వ భూములు తిరిగి ప్రభుత్వానికి అప్పజెప్పేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.టిఆర్ఎస్ నాయకుల బినామీ లపై ఉన్న భూములను వెంటనే ప్రభుత్వానికి అప్పజెప్పాలని లేకుంటే చట్టం ముందు అందరూ అతీతులేనని,భూ అక్రమాలకు పాల్పడ్డ వారందరూ శిక్ష అనుభవించాల్సి వస్తుందని కేకే మహేందర్ రెడ్డి హెచ్చరించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,కత్తెర దేవదాస్,భీమవరం శ్రీనివాస్,బోప్ప దేవయ్య,నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, కుడిక్యాల రవికుమార్,కాజా తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ పవిత్రతకు భంగం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## - ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడం బాధాకరం - బీజేపీ పట్టణాధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలో గురువారం భారతీయ జనతా పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణాధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు మాట్లాడుతూ గత నెల రోజుల నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్నటువంటి అనేక సంఘటనలపై అనేక రకమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, లక్షలాదిమంది హిందువుల యొక్క ఇలవేల్పైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం దేవాలయంలో మొక్కు కోడెమొక్కు విశిష్టమైనదని,భక్తులు తమ కోరికలు నెరవేరిన వెంటనే స్వామివారికి కోడెను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.గత నెల రోజుల క్రిందట స్వయాన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి సిఫారసు లెటర్ మీద గీసుకొండ మండలానికి సంబంధించిన అనామకమైన ఊరు పేరు లేని వ్యక్తిని గోశాల ద్వారా వేములవాడ నుండి దాదాపు 60 కోడెలను తరలించడం, దానిలో దాదాపు 30 కోడెలను గోవధశాలకు అమ్ముకోవడం జరిగిన విషయంలో గీసుకొండ పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు కావడం జరిగిందని గుర్తు చేశారు. దీనిపై వేములవాడ దేవాలయ అధికారులు కానీ, ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం చాలా బాధాకరమైన విషయం అని మండిపడ్డారు. కాంగ్రెస్ చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవ సభలో స్వయానా ముఖ్యమంత్రి భోజనం ఖరీదు 32,000 అని చెప్పి అనేక మీడియా కథనాలలో వార్తలు రావడం జరిగిందని, దీనిపై వార్తలు వచ్చిన వెంటనే దేవాలయ అధికారులు మాకు సంబంధం లేదని చెప్పి ఒక లేఖ కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. ఆరోజు జరిగినటువంటి సంఘటనపై అక్కడే ఉన్నటువంటి సీసీ ఫుటేజీలను విడుదల చేసి చిత్తశుద్ధిని ప్రజల్లో చాటుకోవాలని డిమాండ్ చేశారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని కొంతమంది వ్యక్తులు అన్యమత ప్రచారం చేస్తూ దేవాలయ ప్రాంగణంలో మాంసాహార భోజనాలను పంపిణీ చేసి దేవాలయ పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్న కూడా కనీసం దేవాలయ అధికారులు స్పందించకపోవడం, అక్కడ ఉన్నటువంటి సెక్యూరిటీ సిబ్బంది నిర్లక్ష్యం వహించడం ఏంటని ప్రశ్నించారు.దేవాలయం మీద అనేక రకమైన మతపరమైన దాడులు జరుగుతునాస్ కూడా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంసిగ్గు చేటన్నారు.మాంసాహార పంపిణీ సంఘటన మీద పోలీస్ స్టేషన్లో వేములవాడ బీజేపీ పార్టీ పక్షాన కేసు కూడా నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.మాంసాహర పంపిణీ ఆలయ పవిత్రతను దెబ్బతీసే విధంగా ఉందని, అట్టి సంఘటనపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని చేశారు. ఇలాంటి పరిణామాలు జరుగుతున్నా కూడా స్పందించని ఈవోనువెంటనే విధుల నుంచి తొలగించి, కలెక్టర్ స్థాయి అధికారిని ఆలయ ఈవోగా నియమించాలని చెప్పి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక సంఘటనలు జరుగుతున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల అనేక రకమైన అనుమానాలు తావిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, వాసం మల్లేశం, రేగుల రాజ్ కుమార్, నామాల శేఖర్, బిళ్ల కృష్ణ,నేరేళ్ల సాయి, మానిండ్ల లక్ష్మీరాజం,రేగుల శ్రీకాంత్, మెయిలారం శ్రీనివాస్, చిలువేరి బాబు కొరెపు నరేష్, ఖమ్మం పృథ్వీరాజ్, కొరెపు వెంకటేష్, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# మీ సాధక బాధకాలు తెలుసు

## - మీకు అండగా ఉండడానికి మీ ఊరు వచ్చిన కేకే మహేందర్ రెడ్డి

**సూర్య తంగళ్లపల్లి**

చీర్లవంచ గ్రామంలో అశ్వినీ హాస్పిటల్ ఎల్లారెడ్డి పేట,మానేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఉచిత మెగా వైద్య శిబిర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయం నుండి చీర్లవంచ గ్రామానికి నాకు అవినాభావ సంబంధం ఉంది, మీ సాధక బాధకాలు తెలుసు కాబట్టి మీకు అండగా ఉండడానికి మీ ఊరికి వచ్చాను,వైద్యం చేసుకోవడానికి పట్టణానికి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు అని తెలుసు అందుకే ఇక్కడ వైద్య శిబిరం ఏర్పాటు చేశాము, ఇక్కడ ఏర్పాటు చేయవలసిన హెల్త్ సబ్ సెంటర్‌ను వేములవాడకు తరలించారు గత పాలకులు, మిడ్ మానేరు నిర్మాణంలో మీ త్యాగాలు వెలకట్టలేనివి, గత బిఆర్ఎస్ నిరాధారణకు గురైన ఊరు చీర్ల వంచ, గత ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకొని విలక్షణమైన తీర్పు ఇచ్చారు ప్రజా ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారు, మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడంలో సహకరించిన వైద్యులను మానేరు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను అభినందిస్తు న్నానని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి వారికి అండగా ఉంటుందని తెలిపారు. అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు చేసి అవసర మున్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్,మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చింతోజు భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షుడు గంగు మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆరేపల్లి బాలు, పొన్నాల పరుశురాం, గంగయ్య, మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము, జలంధర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, తిరుపతిరెడ్డి, బాలసాని శ్రీనివాస్,ప్రశాంత్, మహిపాల్,అశ్విని హాస్పిటల్ డాక్టర్ల బృందం,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.








# శ్రీగాధలో అభివృద్ధి పనులకు భూమి పూజ

## - జిల్లా కాంగ్రెస్ ఇన్చార్జి చేసిన కేకే మహేందర్ రెడ్డి

**సూర్య గంభీరావుపేట**

మండలంలోని శ్రీగాద గ్రామంలో గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ స్థానిక నాయకులతో కలిసి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.శ్రీగాధ గ్రామంలో రూ. 12లక్షల వ్యయంతో అంగన్వాడి భవనం, ఎస్సీ కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ వర్క్ రూ. 5లక్షలు, మైసమ్మ ఆలయం వద్ద కల్వర్ట్ కు రూ. 3లక్షలు, రెండు బోరు బావులు, గ్రామంలో ప్రధాన కూడలిలో హైమాస్ లైట్స్ దాదాపు గ్రామంలో 30 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, మాజీ సర్పంచ్ కత్తుల బాబు, ఉప సర్పంచ్ కాశి, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు, నాయకులు రామచంద్రారెడ్డి, గంగి స్వామి, రాజనర్సింహారెడ్డి, అక్కపల్లి బాలయ్య, ఏఎంసీ డైరెక్టర్లు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# దేశాభివృద్ధిలో విశ్వబ్రాహ్మణుల పాత్ర కీలకం

## - కే కే మహేందర్ రెడ్డి


**సూర్య సిరిసిల్ల టౌన్**



విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందం రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ పోరాటంలో ముఖ్య పాత్ర పోషించిన విశ్వబ్రాహ్మణ ముద్దు బిడ్డలు ప్రొఫెసర్ జయశంకర్,శ్రీకాంతాచారి లను గుర్తు చేసుకొని రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన కాలం నుంచి ఆధునిక కాలం వరకు దేశ అభివృద్ధిలో విశ్వబ్రాహ్మణుల పాత్ర ఎంతో ప్రావీణ్యమైనదని పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణులు ప్రతీ కులానికి బాటలు వేసి ఎనలేని కృషి చేశారన్నారు. సంఘం అధ్యక్షుడు రేవోజు ప్రవీణ్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,సంఘం బలోపేతంతో పాటు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమవరపు శ్రీనివాస్, రేడ్యానాయక్,గోకులకొండ శ్రీధర్,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలో గురువారం జరిగిన పలు వివాహ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. మండలంలోని బావుసాయిపేట,నిమ్మపల్లి గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి కానుకను అందించారు. ఆయన వెంట మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ పాషా, జిల్లా కాంగ్రెస్ నాయకులు చేపూరి గంగాధర్, మార్కెట్ డైరెక్టర్లు భాషెట్టి నాగరాజు, అజీమ్ పాషా, వాలియా నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు పెంతల శ్రీనివాస్, నాయకులు మానక సత్యం, సదానందం, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు "గాలిపల్లి హై స్కూల్" విద్యార్థి ఎంపిక

**సూర్య రాజన్న సిరిసిల్ల**



మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువు తున్న జెట్టి కీర్తన సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సాన బాబు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 18 న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై, ఈనెల 27 నుండి 30 వ, తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటున్న కీర్తనను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని మండల ఎస్జిఎఫ్ కన్వీనర్ సిహెచ్. సంపత్ రావు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ బట్టు పద్మ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

# పెద్ద లింగాపూర్ మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం

**సూర్య.ఇల్లంతకుంట**



మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ మైన కీర్తి కిషన్ కుమారుడైన కీర్తి రాజు కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న పెద్దలింగాపూర్ మాజీ సర్పంచ్ గొడిశెల జితెందర్ గౌడ్ తనవంతుగా 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రేగుల బిక్షపతి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎలవేణి రమేశ్, కొమ్ముల మోహన్ రజనీకాంత్, కీర్తి రాజు, మహేందర్లున్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com




# ఘనంగా వీర బాలల దినోత్సవం



**సూర్య జగిత్యాల**

జగిత్యాల పరిధిలోని తారక రామ నగర్ లోని గురుద్వారాలో బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి గురుద్వారాలో సిక్కు సోదరులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్బంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గాంధీ, నెహ్రూల జయంతులు వర్ధంతులు నిర్వహించినట్లుగానే డిసెంబర్ 26వ తేదీన వీర బాలల దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించి బాలురులలో దేశభక్తి, దైవభక్తి పెంపొదింపచేయాలనీ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కార్యక్రమం జిల్లా ఇంచార్జ్ వద్దేపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఔరంగా జేబు పరిపాలన కాలం 1704 సంవత్సరంలో డిసెంబర్ 26వ తారీఖున సిక్కు పదవ మత గురువైన గురు గోవింద్ కుటుంబ పరివారాన్ని వజీర్ ఖాన్ అనే ముస్లిం సైన్యాధిపతి తన సైన్యంతో బంధించి ముస్లిం మతాన్ని స్వీకరించినట్లయితే ప్రాణాలతో వదిలిపెడతానని లేకుంటే చంపేస్తామని బెదిరిస్తే గురు గోవింద్ చిన్న కుమారులైన ఇద్దరు బాలలు జోరావర్ సింగ్, ఫతేసింగ్ లు నవ్వుతు మాప్రాణాలు పోయిన సరే మేము మతం మారబోము అని గంభీర స్వరంతో మతం మారడానికి నిరాకరించగా వారిని ప్రాణాలతో గోడ కట్టించి సమాధి చేయించాడని మతం మారడానికి వ్యతిరేకించి వీర మరణం పొందిన ఆ బాలల స్మారకార్థం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 26వ డిసెంబర్ ను జాతీయ వీర బాలల దినోత్సవంగా ప్రకటించి కేంద్ర ప్రభుత్వం తరఫున కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు. ఇలాంటి ఎన్నో చరిత్ర ఘట్టాలను మరుగున పడేసిన కాంగ్రెస్ పార్టీ మొగలులు ఔరంగజేబులు అక్బర్ల పేరిట చరిత్ర పాఠ్యాంశాలను నింపేసి తప్పుడు చరిత్రను విద్యార్థి దశ నుండి విద్యార్థుల మెదళ్ళలోకి ఎక్కించారని దుయ్యబట్టారు. అందుకే రానున్న రోజుల్లో నిజమైన భారతీయ యోధుల వీరగాథలను వారి చరిత్రను నేటి తరానికి తెలిజెయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతీయ హిందూ సంస్కృతి పై ముస్లిం మత చాందసవాదులు చేసిన దాడిని రాబోయే తరాల వారికి తెలియజేయాల్సిన ఈ కార్యక్రమాన్ని పాఠశాలల్లో కాలేజీల్లో మండల కేంద్రాలలో రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శులు రాగిల్ల సత్యనారాయణ, యాదగిరి బాబు, కార్యక్రమ సహ ఇంచార్జ్ కస్తూరి సత్యం, జిల్లా అధికార ప్రతినిధులు మర్రిపెల్లి సత్యమ్, భూమి రమణ కుమార్, కార్యాలయ కార్యదర్శి జంబర్తి దివాకర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్నేని రమేష్, మాజీ కౌన్సిలర్ కాయితి శంకర్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, మహిళా మోర్చా పట్టాద అక్షరాలు దురిశెట్టి మమత, సింగం పద్మ, మామిడాల కవిత బూత్ అధ్యక్షులు ఆనంద్ సింగ్, సిక్కు మతపెద్దలు ప్రేమ్ సింగ్, రాజు సింగ్ పాల్గొన్నారు.

# సమ సమాజ స్థాపనే సిపిఐ ధ్యేయం




**సూర్య-కోరుట్ల**

శ్రమజీవుల హక్కుల రక్షణ అభ్యున్నత కోసం శక్తి వంచన లేకుండా సమసమాజ స్థాపనే దేంగా అనునిత్యం పేదల పక్షాన పోరాడింది కమ్యూనిస్టు పార్టీయేనని సిపిఐ జిల్లా నేత ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు అన్నారు. గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం సి ప్రభాకర్ భవన్లో సిపిఐ జెండాను ఎగరవేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నేతలు మాట్లాడుతూ భారతదేశంలో 26 డిసెంబర్ 1925 ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలలోకి అడుగు పెడుతున్న శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నారు. జాతీయ ఉద్యమంలో బ్రిటిష్ పాలకుల నుంచి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాడింది అని అన్నారు. హైదరాబాద్ నిజాం రాజు రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి పేదల పక్షాన భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నిన వాడికి భూమి కావాలని జరిగిన ఉద్యమ పోరాటాలలో 4000 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగంచేశారని 5 వేల గ్రామాలు రాజరికం పాలన నుండి విముక్తి పొందాయని 10 లక్షల ఎకరాలు భూమి పేదలకు పంచిందన్నారు. ఈ పోరాటగటం చరిత్రలో నిలిచిందన్నారు. 1952లో మొదటి స్వాతంత్ర ఎన్నికలలో 61 మంది లోక్సభ స్థానంలోపోటీపడి గెలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ 23 స్థానాలలో గెలుపొంది ప్రధాన ప్రతిపక్ష పార్టీగా అవతరించిందన్నారు. పార్లమెంట్ బ్యాంక్ జాతీయ మైనవని భూసంస్కరణల కార్మికుల అనుకూలమైన చట్టాలు రూపకల్పన తదుపరి కాలంలో ఉపాధి హామీ పథకం సమాచార హక్కు చట్టం గృహహింస చట్టం భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు ఇంకా అనేక సాధించబడిందన్నారు. నాటినుండి నేటి వరకు పేదల బడుగు బలహీన వర్గాల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉందన్నారు. ప్రభుత్వాలు పాలకులు మారిన పేద కార్మిక రైతుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఇలాంటి వాటిపై బలమైన ఉద్యమ పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపనిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎండి మౌలానా సిపిఐ జిల్లా నేతలు ఎండి ముక్రం,ఉస్మాన్ఎన్నం రాదా, రామిల్ల రాంబాబు, సాంబార్ మహేష్, కొక్కుల గంగాధర్, తిప్పర్తి రమేష్, అందే వంశీకృష్ణ, సమీర్ గుండేటి పోశెట్టి, దాసరి మనోహర్, ఎస్ కే చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయ నిధి

**- సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణి చేసిన సుజిత్ రావు**

**సూర్య మెట్పల్లి**



నిరుపేదలకు సీఎం సహాయనిధి వరంలాంటిదని టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. గురువారం పట్టణంలోని ఆయన నివాసంలో సీఎం సహాయ నిధి చెక్కులను ఇద్దరి లబ్ధిదారులకు ఒక లక్ష రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మహమ్మద్ రహీమ్, కల్లెడ గంగాధర్, బైండ్ల శ్రీకాంత్, మొగిలి రాజేందర్, అల్లా బకాష్ తదితరులు ఉన్నారు.

## సరస్వతి శిశు మందిర్ నూతన భవనం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం అయిలాపూర్ గ్రామంలో గల సరస్వతి శిశు మందిర్ విద్యాలయ విద్యాలయ భవన నిర్మాణానికి బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులనిధుల ద్వారా ఏడు లక్షల రూపాయలు మంజూరు కాగ సరస్వతి శిశు మందిర్ భవన నిర్మాణకి, శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు విద్యా బోధన మొదటి మెట్టని హిందూ సంప్రదాయాలకు ప్రతీక సరస్వతి శిశు మందిర్ విద్యాలయాలు బోధన బాలికలకు సంప్రదాయ ఒరవళ్ళు నేర్పుతోందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరినామ స్మరణతో మారుమోగిన మెట్పల్లి

**- ఘనంగా అయ్యప్ప పడి పూజ**
**- పడిపూజ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు**
**- అలరించిన భక్తి సంకీర్తణలు**

**సూర్య మెట్పల్లి**



హరినామస్మరణతో పట్టణం మారుమ్రెగింది. గురువారం పట్టణంలోని ఎస్సారెస్పీ కాలువ ప్రక్కన గల అయ్యప్ప దేవాలయం లో కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, అయ్యప్ప దేవాలయ గౌరవ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అయ్యప్ప పడి నిర్వహించగా గూడెం గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమ చారి కరములచే పూజ జరిగింది. ముందుగా స్వామి వారి చిత్రపటాలను భాజా భజంత్రీలతో ఎదుర్కొంటు ఆలయంలోకి తీసుకువచ్చి, ప్రత్యేకంగా ఎర్పాటు చేసిన అరటీ మండపాలలో గణపతి, సుబ్రహ్మణ్యం, అయ్యప్ప స్వామి వారినీ ఆవహానం చేశారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య గణపతి, సుబ్రహ్మణ్యం, శంకు, గంట, కలిశ, నవగ్రహ, ధ్వజస్తంభ, పూజలు చేసి అయ్యప్పస్వామి వారికి పంచామృతలతో అభిషేకాలు చేశారు అయ్యప్ప అష్టోతరాలు చేసి, 18 మెట్ల పూజ చేసీ పడీ వేలిగించారు. అనంతరం గురుస్వాములుకు సత్కారం జరిగింది. అయ్యప్ప నామస్మరణతో ఆలయం మారుమ్రోగగా స్వాములు భక్తి పరవశంలో మునిగితేలారు. ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ, టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వ కుంట్ల సుజీత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మాజీ మార్క్ పెడ్ చైర్మన్ బాపు రెడ్డి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా లచ్చయ్య

**సూర్య - కథలాపూర్**



ఆల్ ఇండియా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గంబీర్ పూర్ గ్రామానికి చెందిన రెండ్ల లచ్చయ్యను నియమించినట్లు గురువారం ఆల్ ఇండియా బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంఘం శాశ్వత రాష్ట్ర అధ్యక్షుడు కొత్త విజయ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రెండ్ల లచ్చయ్య మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, జ్యోతి రావు పూలే, కొమురం భీం ఆశయ సాధన కోసం కృషి చేస్తానని, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కులాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని పేర్కొన్నారు. నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అన్ని కులాల సంఘం శాశ్వత అధ్యక్షుడు కొత్త విజయ భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూరుపు రమేశ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆనంతరం ఆయనకు నియామక పత్రం అందజేసి శాలువాతో సన్మానం చేశారు.

## అల్లీపూర్ మండలం త్వరగా ఏర్పాటు చేయాలి

**- మండల ఏర్పాటులో మీడియా పాత్ర కీలకం**

**సూర్య, రాయికల్**



మండలంలోని అల్లిపూర్ గ్రామన్ని నూతన మండలంగా వెంటనే ఏర్పాటు చేయాలని అల్లీపూర్ మండల సాధన సమితి నాయకులు, హైకోర్టు న్యాయ వాది కూర్మాచలం ఉమా మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ 11 గ్రామ పంచాయతీలు ఆల్లిపూర్ నూతన మండల ఏర్పాటుకు ఏకగ్రీవ తీర్మానం చేయటం చారిత్రక నిర్ణయం అన్నారు. ఉద్యమం మొదటి రోజు నుండి ప్రజల అభిష్టాన్ని ప్రభుత్వానికి చెరవేయటంలో మీడియా సోదరుల కృషి, సహకారం ఎంతో ఉందని పేర్కొన్నారు. అంతేగాక అల్లీపూర్ నూతన మండల ఏర్పాటులో చొరవ చూపిస్తున్న ఎంపీ ధర్మపురి అరవింద్, ఎంఎల్ఏ ఎం.సంజయ్ కుమార్, ఎం.ఎల్.సి టీ జీవన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వసతులు కలిగిన అల్లిపూర్ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నుండి అల్లీపూర్ మండల ఏర్పాటుపై సానుకూల వార్తలు రావడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. వెంటనే అల్లీపూర్ గ్రామన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# హక్కుల సాధన కోసం సమిష్టి కృషి

## - మాస్టిన్, మాష్టిల హక్కుల సాధన కోసం ఉద్యమిద్దామని పిలుపు
## - మాస్టిన్, మాష్టి రాష్ట్ర అధ్యక్షులుగా నాగెల్లి నరసయ్య ఎన్నిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మాస్టిన్, మాష్టి హక్కుల సాధన కోసం సమిష్టి ఉద్యమాలకు సిద్ధం కావాలని మాస్టిన్,మాష్టి రాష్ట్ర అధ్యక్షులుగా నాగెల్లి నరసయ్య పిలుపు నిచ్చారు. గురువారం పబ్లిక్ గార్డెన్ ప్రక్కనగల టీ.టీ.డీ ఫంక్షన్ హాల్లో మాస్టిన్,మాష్టి హక్కుల పోరాట సమితి ప్రతినిధులు పొన్నాల ప్రశాంత్, నాగెల్లి దుర్గాప్రసాద్‌ల ఆధ్వర్యంలో నూతన కార్య వర్గం ఎన్నికను గౌరవ సభాఅధ్యక్షులు బుద్దుల రమేష్ అధ్యక్షుతన సమావేశం నిర్వహించారు. మాస్టిన్, మాష్టి రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నాగేల్లి నర్సయ్యను, రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా నాగేల్లి కిష్టయ్యను,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హైదరాబాద్‌కు చెందిన ఇటీకాల లక్ష్మయ్యతో పాటు తెలంగాణా నుండి వచ్చిన 33జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులను కుల సంఘాల



ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నాగెల్లి నర్సయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం తమను గుర్తించిన పాపాన పోలేదని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇవ్వడంలో కూడా తమను ఇబ్బందులకు గురి చేసిందని మండిపడ్డారు. తనపై నమ్మకంతో తనను రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని,తనను నమ్మి తనపై పెట్టిన బాధ్యతలు సక్రమంగా నెరవేర్చతనని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి ఫలం అందరికి అందే ఈ విధంగా బాధ్యత తీసుకుంటానని చెప్పారు. ఎస్సి వర్గీకరణ లో ఏ,బీ,సీ,డీలుగా చేస్తే కులాన్ని ఎస్సి-ఏలో గుర్తింపు ఇవ్వాలని, కులం సర్టిఫికెట్‌ను ఆర్డిఓ కార్యాలయం నుండి కాకుండా నేరుగా తహసిల్దా ర్ ఆఫీస్ నుండి ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.ఈ సమావేశానికి తెలం గాణా నుండి 33జిల్లాల కుల పెద్దలు, కుల స్తులు, కార్యకర్తలు హాజరై తెలంగాణా రాష్ట్ర నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక చేశారు. రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక పట్ల కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దర్శనం శంకర్, ప్రధాన కార్యదర్శి నరసింహా, నల్లగొండ స్వామి, రాజమౌళి, చందు, సంతు, పెద్ద శంకర్ రాందాస్, ఎర్ర రాజయ్య తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ శుభా కాంక్షలు తెలిపారు.

# యూనియన్ బ్యాంక్ తుంగూర్ బ్రాంచ్ నూతన శాఖ ప్రారంభం

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూర్ గ్రామంలో యూనియన్ బ్యాంక్ తన నూతన కార్యాలయాన్ని ప్రారంభించింది. ఈ కార్యాల యాన్ని యూనియన్ బ్యాంక్ రీజియన్ హెడ్ అరుణ సావితా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో యూనియన్ బ్యాంక్ ఇప్పటికే 19 శాఖలతో రూ. 4000 కోట్ల వ్యాపారాన్ని కొనసాగిస్తోందని, ఈ కొత్త శాఖ ప్రారంభంతో యూనియన్ బ్యాంక్ శాఖల సంఖ్య 20కి చేరుకుందని తెలిపారు. ఆమె ప్రసంగంలో యూనియన్ బ్యాంక్ ఉత్పత్తులు, సేవలపై



ప్రత్యేకంగా చర్చించారు. ముఖ్యంగా రైతు రుణాలు, స్వయం సహాయక సమూహాల రుణాలను యూనియన్ బ్యాంక్ ప్రధానంగా ప్రోత్సహిస్తుందని వివరించారు. గ్రామస్తులు మరియు రైతులు ఈ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధిని సాధించాలంటూ పిలుపునిచ్చారు.యూనియన్ బ్యాంక్ తన సేవలను గ్రామీణ ప్రజలకు మరింత చేరువ చేయడంలో నిత్యం కృషి చేస్తోంది. రైతుల ఆర్థిక అవసరాలను తీర్చడంతో పాటు స్వయం సహాయక సంఘాలకు రుణాల ద్వారా మహిళా సాధికారతకు తోడ్పడటంలో యూనియన్ బ్యాంక్ ప్రతిష్టాత్మకంగా పని చేస్తోంది. గ్రామస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఆర్థిక స్థితిని మెరుగుపరచాలని బ్యాంక్ అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ జి. రామకుమార్, కొత్తగా నియమి తమైన బ్యాంక్ మేనేజర్ రవి కుమార్, తుంగూర్ గ్రామ సర్పంచ్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### శ్రీ సరస్వతీ శిశుమందిర్ అదనపు గదులు నిర్మాణానికి ఎంపీ నిధుల ప్రొసీడింగ్స్ అందజేసిన జిల్లా బిజెపి నాయకులు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం అయిలాపూర్ గ్రామం లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ సేవా సమితి విద్యాలయానికి నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు శ్రీ ధర్మపురి అరవింద్ అదనపు తరగతి గదుల కోసం వారి నిధులనుండి 4,95,000 నిధులు మంజూరు చేయడం జరిగింది.అట్టి ప్రొసీడింగ్ కాపీ లను శిశు మందిర్ విద్యాలయ కమిటీకి జగిత్యాల జిల్లా బీజేపీ నాయకులు అందజేసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్ర మంలో కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, నిజామాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివం, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యాదగిరి బాబు, మండల అధ్యక్షులు పంచిరి విజయ్, జిల్లా నాయకులు ప్రముఖ అడ్వకేట్ వడ్డేపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబల్ల సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శి సంకు నరేందర్, యూసుఫ్ నగర్ మాజీ సర్పంచ్ తుకారాం గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి రాజు, బీజేపీ సీనియర్ నాయకులు మిట్టపల్లి క్రిష్ణమూర్తి గారు, శక్తి కేంద్ర ఇంచార్జి ధ్యావణపల్లి భూమనందం, బీజేపీ నాయకులు కట్కం నాగరాజు, రాహుల్ గౌడ్ మరియు విద్యాలయ కమిటీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### కుంభమేళాకు బయలుదేరిన కౌన్సిలర్ మాడవేణి నరేష్

**సూర్య-కోరుట్ల**



12 సంవత్సరాలకు ఒకసారి జరిగే ప్రయోగ రాజు కుంభమేళాకు కోరుట్ల పట్టణ బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్ మంగ ళవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు నర సంవ త్సరాల నుండి పాదరక్షలు లేకుండా గురు పరంపర దీక్షలో కొనసాగుతూ ధర్మరక్షణ కొరకై ఈ దీక్ష తో మహాకుంభమేళకు వెళ్లాలంటే ఎంతో పుణ్యం చేసుకొని ఉండాలని ఆ అదృష్టాన్ని పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు.

### ఈ నెల 30న దుబ్బరాజన్న ఆలయాలంలో టెండర్లు

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దబ్బరాజన్న ఆలయంలో ఈ నెల 30న ఓపెన్ కమ్ షీల్డ్ టెండర్లు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి అనూష పేర్కొన్నారు.ఫిబ్రవరి 1 నుండి 2026 జనవరి 31 వ తారీఖు వరకు అలయంలో తలనీలాల సేకరణ, బెల్లం అమ్మకం,టెంకాయల అమ్మకం,కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకోవ డం, వంటి వాటి కోసం ఒక సంవత్సరం కాలానికి గాను ఓపెన్ కమ్ షీల్డ్ టెండర్లు పాల్గొనే ఉత్సాహవంతులు ధరవత్ చెల్లించి టెండర్లలో పాల్గొనా లని ఈవో అనూష తెలిపారు. ఈ నెల 30న 11 గంటలకు పాల్గొనే ఔత్సా హికులు దుబ్బరాజన్న ఆలయం పేరిట డిడి తీసి సకాలంలో పాల్గొనాలని ఈవో అనూష పేర్కొన్నారు.

### ఘనంగా ప్రభుత్వ సలహాదారు జన్మదిన వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**



ప్రభుత్వ సలహాదారు వేం.నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు పట్టణంలోని ఆయన నివాసంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్య క్షుడు మహమ్మద్ ఖుతుబోద్దిన్, పాషాలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అందే మారుతి బాపూజీ, జిల్లా యూత్ కాంగ్రె స్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్కుల విజయ్ పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు పోల్సం శివ, నియో జకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, పట్టణ ఉపాధ్యక్షులు సమీర్ సర్వార్,యండి జాఫర్, బైండ్ల శ్రీకాంత్, కోరే రాజ్ కుమార్, మోక్షిత్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

### పేకాటరాయుళ్ల అరెస్ట్

**సూర్య గంభీరావుపేట**

పేకాడుతున్న వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్ తెలిపారు.గురువారం పోలీసులు నమ్మదగిన సమా చారం మేరకు గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామ శివారులోని బట్టల చెరువు ప్రాంతంలో పేకాట స్థావరంపై దాడి చేశారు. అక్కడ పేకా డుతున్న ఐదుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.8,850 నగదుతో పాటు నాలుగు సెల్ ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసు కున్నారు. పేకాట ఆడడం చట్టరీత్యా నేరమని మండలంలో పేకాట ఆడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణ ప్రముఖ వ్యాపార వేత్త ఎక్కిల్ దేవి రాంకిషన్ సోదరుడు సుధాకర్-నిర్మల కూతురు వివాహ వేడుకలలో పాల్గొన్న అంబేద్కర్ యువ జన సంఘాల నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. గురు వారం పి బి గార్డెన్లో జరిగిన వివాహ వేడుకల్లో నూతన జంట జ్యోతి ర్మయి-సాయిలను అక్షింతలతో ఆశీర్వదించన అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, రాష్ట్ర నాయకులు ప్రముఖ పాత్రికేయులు బలిజ రాజరెడ్డి, వుయ్యాల నర్సయ్య, నాయకులు పసుల కృష్ణ ప్రసాద్, బోల్లే గంగాధర్, సామల్ల వేణుగోపాల్, బలిజ సంతోష్, శనిగారపు రాజేష్‌లు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

### నేడు బీసీ సాధికారిత సంఘం కార్యాలయం ప్రారంభం

**- రాష్ట్ర బీసీ సాధికారిత గౌరవ అధ్యక్షులు సంఘం కొండ దేవయ్య**

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణం లోని మొదటి బై పాస్ రోడ్డులోని మున్నూరు కాపు సత్రంకు ఎదురుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర బీసీ సాధికారిత గౌరవ అధ్యక్షులు సంఘం కొండ దేవయ్య పేర్కొన్నారు.ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ కుల బాంధవులకు చాల అందుబాటులో ఉంటుందని, కార్యక్రమాల నిర్వహణక అనుకూలంగా, సౌలభ్యంగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో కార్యాలయాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.ఇట్టి కార్యాలయ ప్రారంభానికి ఉత్తర తెలంగాణ జిల్లాలోని బీసీ కుల బాంధవులు హాజరు అయి, కార్యా లయ ప్రారంభ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా బీసీ సాధికారిత సంఘాల నేతలు పొలాస నరేం దర్, తుపుకారీ సత్తయ్య, ఇల్లందుల వెంకటేష్, బీసీ యువజన సంక్షేమ సంఘం నేతలు అమరగొండ అజయ్,దండు వినోద్,మంతా సందీప్, వంగ వంశీ కృష్ణ,చింతకుంట రాజేష్ తదితర బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

### ప్రతి ఉద్యోగి యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య సెంటినరీ కాలనీ**



ప్రతి ఉద్యోగి యంత్రాలను సద్వినియోగం చేసుకో వాలని డైరెక్టర్ (ఇఎం మరియు ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు అన్నారు. సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్‌లో డైరెక్టర్ (ఇఎం మరియు ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు పర్యటించారు. వారు ముందుగా ఓసీపీ-3 స్టోర్స్ లో అధికారులతో సమావేశమై స్టోర్స్ మెటీరియల్ భద్రపరచు షెడ్డును పరిశీలించారు. మెటీరియల్‌కు భద్రపర చుటకు సరిపడా షెడ్ల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు తగు సూచనలు చేశారు, అనంతరం ఓసీపీ-3 సిహెచ్ పి లో నిర్మాణంలో ఉన్న బంకర్ పనులను పరిశీలించి బొగ్గు రవాణాకు అనుగుణంగా నూతన బంకర్ నిర్మాణం పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఓసీపీ-3 ప్రాజెక్ట్ వ్యూ పాయింట్‌లో సర్వే మ్యాప్ ద్వారా పని స్థలాలను పరిశీలించి బొగ్గు ఉత్పత్తి, యంత్రాల వినియోగంపై అధికారుల తో అధికారులతో మాట్లాడి డిమాండ్ కు బొగ్గు ఉత్పత్తి చేయాలని అధికా రులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ప్లోజివ్స్ జిఎం బైద్య, ఏరియా ఇంజినీర్ నరసింహారావు, ఓసీపీ-3 ప్రాజెక్టు అధికారి మధుసూదన్, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ విజయ్ కుమార్, సివిల్ డీజీఎం ధనుంజయ, పవర్ సిస్టం ఎస్ ఇ నర్సిం హులు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల పార్టీ శతజయంతి ఉత్సవాలు..

## - సుందరగిరి,ఇందుర్తి,ఓగులాపూర్ లో పెద్ద ఎత్తున సి పి ఐ వేడుకలు

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంతో పాటు సుందరగిరి ఇందుర్తి,లంబాడిపల్లె,ఓగులాపూర్ తదితర గ్రామాల్లో సిపిఐ పార్టీ వంద సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని సిపిఐ మండల కార్యదర్శి నాగవల్లి లక్ష్మారెడ్డి మాజీ జెడ్పిటిసి రాష్ట్ర నాయకులు అందే స్వామి తెలిపారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జెండాలను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక కర్షక ప్రజా శ్రేయస్సుకోసం సమాజ స్థాపన కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు.1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ కాన్పూర్ లో ఆవిభవించిందని,99సంవత్సరాలు



పూర్తి చేసుకుని 100సంవత్సరంలోకి అడుగు పెట్టడం సంతోషంగా ఉందన్నారు .బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సిపిఐ అని కొనియాడారు.దేశంలో వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీలు కాంగ్రెస్, సిపిఐ పార్టీలు అన్నారు. సిపిఐ పార్టీ పేదలకు భూమి కోసం, భుక్తి, విముక్తి కోసం అనేక పోరాటాలు చేసి అనేక మంది పేద ప్రజలకు భూములు పంచిన చరిత్ర సిపిఐది అని అన్నారు.స్వాతంత్ర్యం అనంతరం కూడా సిపిఐ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు చేసిన పార్టీ అన్నారు.తెలంగాణ స్వరాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందన్నారు.పార్టీ కార్యకర్తలకు అభిమానులకు స్వీట్లు పంపించేసి కేక్ కట్ చేసి, పాటికి అహర్నిశలు కృషి చేసి వృద్ధాప్యంలో ఉన్న వారిని శాలుల కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బూడిద సదాశివ,సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకొల రాజయ్య,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతల శ్రీనివాస్ రెడ్డి,ఇల్లెందుల నాయకులు గూడెం లక్ష్మి,అందే చిన్నస్వామి,గడ్డం రాంరెడ్డి,కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి,ఉస్మాన్ పాషా,బోయిని మొండయ్య, ముస్కు మాధవరెడ్డి,బూడిద కుమార్, కయ్యం వీరయ్య,గట్టు మొగిలి,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 'ఖని' లో ఘనంగా సిపిఐ శత వార్షికోత్సవాలు

**సూర్య-గోదావరిఖని:**

భారతదేశంలో కమ్యూనిజం భావజాలంతో మొదటిసారిగా ఏర్పడ్డ తొలి రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) శత వార్షికోత్స వాలు గురువారం పట్టణంలో ఘనంగా జరి గాయి. ఈ సందర్భంగా పట్టణంలోని భాస్కర్ రావు భవన్ లో సిపిఐ నగర కార్యదర్శి కె.కనక రాజ్, ప్రధాన చౌరస్తాలో రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్ అరుణ పతాకాలను ఆవిష్కరిం చారు. అనంతరం సిపిఐ నగర కార్యదర్శి కె.కనక రాజ్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కె.స్వామి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై ఏర్పడి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని వందవ సంవత్సరంలో అడుగుపెడ ుతున్న సందర్భంలో నగర ప్రజలందరికీ శు భాకాంక్షలు తెలిపారు. సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో



ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు ప్రజా పోరాటంలో అలుపెరుగని పోరాటం కొనసాగి స్తుందని వివరించారు. స్వతంత్రానికి పూర్వం ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ స్వతంత్రం కావాలని నినదించిందని, నాటి స్వతంత్ర పోరాటం నుండి తెలంగాణ సాయుధ పోరాటం, మలిదశ తెలంగాణ పోరాటం వరకు కమ్యూనిస్టు పార్టీ పోరాటం చరిత్రను నిలిచిపోతు ందని పేర్కొన్నారు. భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం పోరాడే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. తెలం గాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4,500 మంది యువ కమ్యూనిస్టులను కోల్పోయిన మొక్కవోని ధైర్యంతో పోరాట జెండాను విడువని కమ్యూనిస్టు పార్టీ వేల గ్రామాల్లో 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిందని గుర్తు చేశారు. అదేవిధంగా శత వార్షికోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని ఎల్బీనగర్, లెనిన్ నగర్, కస్తూరిబాయ్ నగర్, ఫైవింక్లయిన్ కాలనీ, బస్టాండ్ కాలనీ, పవర్ హౌస్ కాలనీ, జనగామ, కొత్త కూరగాయల మార్కెట్ తో పాటు పలు డివిజన్ లలో సిపిఐ జెండాలను ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఇంకా ఈ కార్యక్రమాల్లో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఆరేల్లి పోషం, సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, మడికొండ ఓదేమ్మ, మాటెటి శంకర్, మార్కపురి సూర్య, టీ.రమేష్ కుమార్, పడాల కనకరాజు, రేణిగుంట్ల ప్రీతం, శనిగరపు చంద్రశేఖర్ సిరిసిల్ల మల్లేష్ , రేణుక, తిరుమల, బోడగుంట కనకయ్య, గంగారపు చంద్రయ్య, జగన్, అబ్దుల్ కరీం, ఆసాల నవీన్, రాజమ్మ, విజయ, నర్మద, సంబోదు కొమరయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారునికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ సలహాదారు( సిఎం ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హైదరాబాద్ లో కలిసి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు.



# డాక్టర్ ప్రదీప్‌కుమార్‌కు సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆసియా టుడే ఇండియా వారి ప్రైడ్ ఆఫ్ ద నేషన్ అవార్డు అందుకున్న కరీంనగర్‌లోని శ్రీసాయి లైఫ్‌లైన్ హాస్పిటల్ చైర్మెన్, లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ చిట్టుమల్ల ప్రదీప్ కుమార్‌ను గురువారం కరీంనగర్‌లోని శ్రీవాసవి వృద్ధాశ్రమం అధ్యక్షులు సిహెచ్ కొండయ్య, ఆశ్రమం నిర్వహణ కమిటి బాధ్యులు తొట లక్ష్మన్‌రావు, గంజి స్వరాజ్‌బాబు, వెంకటనర్సయ్య, నారాయణ తదితరులు ఘనంగా సత్కారించారు. అనంతరం డాక్టర్ ప్రదీప్‌కుమార్ ఆశ్రమంలోని వృద్ధులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేసారు. ఈ కార్యక్రవ ంలో లైఫ్‌లైన్ హస్పిటల్ డాక్టర్ శ్రీకాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.







# పట్టభద్రుల అభ్యున్నతే నా ప్రధాన ధ్యేయం

## - ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్ " డా.వి.నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పట్టభద్రులకు అన్ని విధాలుగా చేయూతనిస్తానని, వారి అభ్యున్నతే నా ప్రధాన ధ్యేయమని ఉమ్మడి మెదక్ -నిజామాబాద్- ఆదిలాబాద్- కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు . కరీంనగర్ లోని వివిధ విద్యాసంస్థల్లో నిర్వహించినటువంటి పలు ముఖాముఖి కార్యక్రమాలలో పాల్గొని వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల అభివృద్ధికై అన్ని వేళల్లో అందుబాటులో ఉంటానని, వారి కావలసిన వనరులు కల్పించడానికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి అభివృద్ధి పధాన పయనించేందుకు కృషి చేస్తానని తెలిపారు.సమాజంలో పట్టభద్రులను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని, నిరుద్యోగ నిర్మూలన కై ప్రత్యేక ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తానని తద్వారా వారికి జీవనోపాధి కల్పించడమే కాకుండా సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని వారు చెప్పారు.అదేవిధంగా ప్రైవేట్ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరికీ ఆరోగ్య భీమా వర్తించేందుకు కృషి చేస్తానని, వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఉద్యోగులకు వర్తిస్తున్న వివిధ పథకాలను వారికి కూడా అమలుపరిచేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశాలలో పాల్గొన్న పలువురు ఉపాధ్యాయులు, పట్టభద్రులందరూ నరేందర్ రెడ్డికి మద్దతు మద్దతు ఇస్తామని, వారిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ప్రకటించారు.

# కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న జగిత్యాల జిల్లా జడ్జి నిలిమా

**సూర్య మల్యాల.**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని జగిత్యాల జిల్లా జడ్జి నీలిమా కుటుంబ సమేతంగా గురువారం దర్శించు కున్నారు వారికి ఆలయ అర్చకులు అధికారులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండలం లో వివిధ గ్రామాలలో భారత కమ్యూనిస్ట్ పార్టీ జెండాలు ఎగురావేయడం జరిగింది. ఈరోజుతో సిపిఐ పార్టీ పుట్టి 99 సంవత్సరాలు పూర్తి చేసుకొని 100 వ సంవత్సరంలో కి అడుగు పెడుతున్న సందర్బంగా పార్టీ కార్యకర్తలు సభ్యులు జెండా ఆవిష్కరించి ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నారు పార్టీ ప్రజల కోసం ప్రజల శ్రేయస్సు కోసం ఎన్నో ఉద్యమాలు ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో సమరాలు ఆనాటి నుండి ఇప్పటివరకు అలుపెరగకుండా నిత్యం పోరాటాలు చేస్తూనే ఉంటుంది సిపిఐ పార్టీఅని అన్నారు. భవిష్యత్తులో మరెన్నో పోరాటాలు చేస్తూనే ఉంటుంది అని అన్నారు. సీనియర్ నాయకులు బోయిని మల్లయ్య జాలి గోపయ్య కు పార్టీ నాయకులు శాలువాతో స న్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి కాంతలా అంజిరెడ్డి సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం కోశాధికారి ఘర్షకుర్తి శ్రీనివాస్ మండల నాయకులు బోయిని మల్లయ్య కూన మల్లయ్య జాలి గోపయ్య ఎండీ నయీమ్ పిప్పల కనుకయ్య కోతి సంపత్ రాపోలు రాజమల్లు బోయిని తిరుపతి మోలుగురి ఆంజనేయులు గాజులు తిరుపతి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వంద ఏళ్లుగా నిరుపేదలకు అండగా నిలిచిన భారత కమ్యూనిస్టు పార్టీ

## - సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు
## - తెలంగాణ సాయుధ పోరాటయోధుడు గాలిపల్లి ముద్దు బిడ్డ బద్దం ఎల్లారెడ్డి

**సూర్య, ఇల్లంతకుంట**




వంద ఏళ్ళుగా ప్రజల పక్షాన నిలిచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి న్యాయం చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. గురువారం మండలంలోని తాళ్లపల్లి, పత్తికుంట పల్లే, గాలిపల్లి, ముస్కానీపేట, పోత్తురు గ్రామాల్లో పార్టీ 100 ఏళ్ల ఆవిర్భావ పూర్తి చేసుకున్న సందర్భంగా జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26 ఉత్తరప్రదేశ్లోని ఖాన్పూర్లో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి,భారత దేశమంతా విస్తరించి రెండు కోట్ల మంది సభ్యులు గల పార్టీ సిపిఐ మూడు రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ త్రిపుర కేరళ లాంటి రాష్ట్రాల్లో కమ్యూనిస్టు ప్రభుత్వాలను ఏర్పాటు చేసిందన్నారు.భారతదేశ నుంచి బ్రిటీష్ సామ్రాజ్యవాదులను వెళ్ళగొట్టడంలో ఎన్నో త్యాగాలు చేసి1952 జనరల్ ఎన్నికల్లో పార్లమెంటుకు 50 మంది సభ్యులను పంపిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని తెలిపారు. వంద సంవత్సరాల కాలంలో అనేక పాలక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ పేదలకు అండగా సిపిఐ నిలిచి తెలంగాణ సాయుధ పోరాటాన్ని ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామ ముద్దు బిడ్డ కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, ముగ్దమ్ మోహినోదిన్ లు కొనసాగించారు. కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాం సర్కార్ మెడలు వంచి దేశముఖ్, జమీందారుల వ్యతిరేకంగా భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేదలకు 10 లక్షల ఎకరాల భూమి పంచి, భూస్వాముల జమీందార్,దేశముఖ్ ల నుంచి ప్రజలకు స్వేచ్ఛ వాయువులు కల్పించే విధంగా పోరాడి మూడువేల గ్రామాలను ఆనాటి నైజాం శరణ నుంచి విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని తెలిపారు.భూమి, భుక్తి విముక్తి కల్పించాలనే ఉద్దేశంతో పోరాడి 4500 మంది యుద్ధ గేరిల్లాలు తమ ప్రాణాలను పణంగా పెట్టారన్న విషయాన్ని గుర్తు చేశారు. కమ్యూనిస్టులను తలచుకోకుండా కమ్యూనిస్టులను స్మరించుకోకుండా తెలంగాణ ఏర్పాటు లేదని,ఏర్పాటు అంటేనే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుల యొక్క చరిత్రను గుర్తు చేసుకోవడమేనని,ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకునే విధంగా అమరుల స్మారక గ్రంథాలను ఏర్పాటు చేయాలని,సిరిసిల్ల పట్టణంలో బద్దం ఎల్లారెడ్డి మాందాపూర్ గుట్టలో అమరులైనటువంటి 12 మంది సాయుధ గెరిల్లాల నాయకుడు కామ్రేడ్ సింగిరెడ్డి భూపతిరెడ్డి కాన్సర్ విగ్రహాలను సిరిసిల్ల పట్నంలో ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి భూంపల్లి భూంరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు మీసం లక్ష్మణ్, సీనియర్ నాయకుడు సావనపల్లి మల్లేశం, బాలరాజు, శంకర్, ఆనంద్, బాల్లమల్లు, రాజేందర్, కమలాకర్, వీరేశం, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద నిరుద్యోగులకు మెగా ఉచిత కోచింగ్

## - జక్కని సంజయ్ కుమార్

**సూర్య, హుజురాబాద్**



వివిధ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న బిసి విద్యార్థులకు, నిరుద్యోగులకు బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మెగా ఉచిత కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ తెలిపారు. గురువారం హుజురాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో "పూలే జ్ఞాన కేంద్రం" పేరిట ఏర్పాటు చేస్తున్న కోచింగ్ సెంటర్ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిసి విద్యార్థుల అభివృద్ధి కోసం మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తిగా ఈ కోచింగ్ సెంటర్ను ఏర్పాటు చేస్తున్నట్లు, జనవరి 20వ తేదీ నుంచి కోచింగ్ సెంటర్ ప్రారంభమవుతుందని, దరఖాస్తుల కోసం బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు, కన్వీనర్లు కో ఆర్డినేటర్లుగా వ్యవహరిస్తారని అన్నారు. ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న పేద బిసి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఈ సెంటర్ను ఏర్పాటు చేయనట్లు తెలిపారు. వివరాల కోసం 9701460698, 9852374374 లను సంప్రదించాలని కోరారు. కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు కరీం రాజు మాట్లాడుతూ ఒక ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో ఇంత పెద్ద కోచింగ్ సెంటర్ ఉచితంగా ఏర్పాటు చేయడం రాష్ట్రంలో ఇదే మొదటిదని, దాని కోసం కృషి చేస్తున్న ఉద్యమ నాయకుడు జక్కని సంజయ్ కుమార్ కు అభినందనలు తెలిపారు. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పోలీస్ కానిస్టేబుల్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, ఇతర ఉద్యోగాలకు సన్నద్ధం అయ్యే ఉద్యోగార్థులకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని, 500 మంది యువతి, యువకులకు మొదటి విడతగా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులుగా కుడికాల భాస్కర్, జిల్లా కన్వీనర్ చిలుకమరి శ్రీనివాస్, నాయకులు సంపత్ ముదిరాజు, బిసి రాజ్యాధికార సమితి ఉత్తర ఫ్రీ తెలంగాణ కో ఆర్డినేటర్ బుర్ర కుమార్ గౌడ్, వేముల రమేష్, చిర్ర సంపత్ కుమార్, పేరుమండ్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## 28 న సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీల విలీన సభను జయప్రదం చేయండి

### - సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఏ. వెంకన్న

**సూర్య, సెంటినరీ కాలనీ**



హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 28వ తేదీన నిర్వహించే రెండు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా పరిధిలోని సెంటినరీ కాలనీ లో విలీన సభ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఏ.వెంకన్న మాట్లాడుతూ 2013 లో వివిధ కారణాల రీత్యా విడిపోయిన న్యూ డెమోక్రసీ పార్టీలు నేడు విలీనం అవ్వాలనుకోవడం శుభ పరిణామం అన్నారు. దేశంలో మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలతో ప్రజలను ఇబ్బందులకు గురిస్తుందన్నారు. రచయితలను,మేధావులను, కళాకారులను, హక్కుల నేతలను నక్సలైట్లంటూ అక్రమ కేసులు బనాయించి చిత్రహింసలు పెట్టి జైల్లో నిర్బంధిస్తున్నారని ఇటువంటి పరిస్థితులలో దేశంలో ఉన్న విప్లవ పార్టీలన్నీ కలవాలని, ప్రజలందరిని సమీకృతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో పి.లక్ష్మి, సదయ్య, పీ.రాణీ, రమేష్, సరిత, శంకరమ్మ, రాంబాయి, సత్తయ్య, ఎం.తార, శ్రీను, రేణుక, తిరుమల, స్రవంతి, జీ లక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప 10వ వార్షికోత్సవ శోభాయాత్ర

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణ శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయంలో మూడు రోజుల పాటుగా త్రయాహ్నిక దీక్షతో 10 వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో,ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మ శ్రీ పోలో ఝు చరణాచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమయ్యాయి.ప్రాతఃకాలమున గణపతి పూజ హెూమం, గో పూజ అనంతరం ధ్వజారోహణ,అగ్ని ప్రతిష్ట కార్యక్రమాలు పంబారట్టు ఉత్సవం నిర్వహించారు.అనంతరం పవిత్ర పుణ్యక్షేత్రం కోటిలింగాలలో అయ్యప్పస్వామి కి పంబారట్టు, నది స్నానం ఆచరించి పట్టణంలోని అన్ని దేవాలయాల్లో పట్టణ పురవీధుల గుండా శోభా యాత్ర నిర్వహించారు. అయ్యప్ప స్వాముల పెటతుళ్ళులు, భక్తులు,మహిళల నృత్యాలు, చిన్నారుల ఆటపాటలతో పట్టణమంతా శోభయామానంగా యాత్ర కోసాగింది. కార్యక్రమంలో గురస్వామి గొల్లపెల్లి శ్రావణ్ కుమార్, ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ,కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, బొడిగె వెంకన్న, మునిగాల సుధాకర్, ఎలిగేటి రాములు, పోరండ్ల భాస్కర్, ,కత్తి రమేష్, నలుమాచు రామకృష్ణ, బత్తిని ప్రశాంత్, పోతు రాజు, బండారి విరమల్లు, ఐట్ల మల్లేశం, స్వాములు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ కుటుంబానికి బిజెపి జాతీయ సీనియర్ నాయకులు మురళీధర్ రావు పరామర్శ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బిజెపి జాతీయ సీనియర్ నాయకులు మురళీధర్ రావు గురువారం సాయంత్రం కరీంనగర్లోని 58వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి విజయ, బిజెపి జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్లను పరామర్శించారు. కార్పొరేటర్ రాపర్తి విజయ భర్త వెంకటేశం 10 రోజుల క్రితం అనారోగ్యంతో మంణించారు. ఈ నేపథ్యంలో రాపర్తి విజయ నివాసానికి వెళ్లిన మురళీధర్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాపర్తి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో జిల్లా బిజెపి సీనియర్ నాయకులు దేవేందర్ రావు, సంతోష్ రావు, సునీల్ రావు,నర్సింగ్ రావు,కిషన్ రావు, బిజెపి సీనియర్ నాయకులు కూడా ఓదెలు గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి శంకర్, బిట్టు, ఎస్సీ మోర్చ జిల్లా నాయకులు సోమిడి వేణు, కట్ట రాజు, సంపత్ చరి, ప్రసాద్, కసికట్టి అరుణ్ తదితరులు ఉన్నారు.

## "డ్రింకర్ సాయి " సినిమా పోస్టర్ను ఆవిష్కరించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



డ్రింకర్ సాయి చిత్రాన్ని నిర్మాతలు అద్భుతంగా తెరకెక్కించారని ఇది ఒక సందేశాత్మక చిత్రం అని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువా రం నగరంలోని అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో డ్రింకర్ సాయి చిత్రం పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి సందేశాత్మక కథాంశంతో కూడిన చిత్రాన్ని నిర్మించిన బసవరాజు శ్రీనివాస్కి, లహరిధర్కి, చిత్ర బృందానికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శివాని కాలేజ్ సతీష్, న్యాయవాది సాయిరాం, చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల వెంకటేష్,బ్రాహ్మణ సేవ సమితి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు పామరాజు విజయ్ కుమార్,ఎర్రం శెట్టి మునిందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సుందరం ఫౌండేషన్ సౌజన్యంతో మొదటి బహుమతి అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్లో జంగపల్లి అనిల్ ఆధ్వర్యంలో జరిగినటువంటి క్రికెట్ పోటీల్లో గోదావరిఖని, తిలక్ నగర్కు చెందిన దిలీప్ లెవెల్స్ టీం మొదటి బహుమతిని సాధించగా వారికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి ఆదేశాల మేరకు సుందరం ఫౌండేషన్ ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య చేతుల మీదుగా క్రీడా మైదానంలో కెప్టెన్ టిప్పు, వారి టీం సభ్యులకు మొదటి బహుమతి రూ.5000/- నగదును అందజేశారు. ఆటలకు సంబంధించినవి మాత్రమే కాకుండా ఇంకా ఎన్నో రకాల సేవలు అందించామని, ఇకముందు అందిస్తూనే ఉంటామని ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, మేడగొని శ్రీనివాస్తో పాటు పోటీదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కోటెడ్ ప్లేట్స్ వద్దు... స్టిల్ ప్లేట్స్ ముద్దు

**సూర్య కరీంనగర్ టౌన్**




కరీంనగర్ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ప్రతిరోజు ఉదయము అల్పాహారము, మధ్యాహ్నము అన్న ప్రసాదము వితరణ జరుగుతు న్నది. అల్పారము, అన్న ప్రసాద వితరణ చూసిన ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్, ఆర్ఎం కోరిక మేరకు ఈరోజు బొమ్మకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వెంగల్ దాస్ అర్చన-శ్రీనివాస్, పెళ్లి రోజు సందర్భంగా 5,000 రూపాయల విలువ గల 100 స్టీల్ ప్లేట్స్ మీల్స్ ఆన్ వీల్స్ నిర్వాహకులకు అందజేయడం జరిగిన ది.ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ చింతల కిషన్ పటేల్, క్లబ్ అధ్య క్షుడు కాంరెడ్డి నరసింహారెడ్డి, సెక్రెటరీ బట్టు రాజేందర్, మాసినేని చక్రధర్, రవి కంటి కృష్ణ కిషోర్, అరికొంతం రవీందర్ రెడ్డి, జీవీ లక్ష్మీనారాయణ, మల్లికార్జున రాజేందర్, బూర్ల విద్యాసాగర్, అంబాటి రవీందర్ రాజు, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, వేములవాడ**

సీపీఐ (భారత కమ్యూనిస్టు పార్టీ) ఆవిర్భావ దినోత్స వ వేడుకలను గురువారం నియోజక వర్గ ఇంచార్జి కదారి రాములు ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల వాడ పట్టణంలోని మహాంఖాళీ గుడి నుండి మహాలక్ష్మీ వీధి వరకుర్యాలీ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కదారి రాములు జెండా ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ భారత దేశానికి ,ప్రజాస్వామ్యానికి కమ్యూనిస్టుల అవసరం ఉందని మేధావులు గుర్తించి ఆనాటి తాస్కెంట్, ప్రస్తుత ఉజ్జెకిస్తాన్ లో గుర్తించి 1925 డిసెంబర్ 26 న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో సీపీఐ ఆవిర్భావం,హస్రత్ మోహాని, చెట్టియార్ ల ఆధ్వర్యంలో నిర్మాణం జరిగిందని తెలిపారు. ఆనాటి నుండి నేటి వరకు ఓటు హక్కు కోసం,భూమికోసం,భుక్తికోసం,విముక్తి కోసం, సంస్థానాల విలీనంకోసం,స్వతంత్రోద్యమం కోసం వేలాది కమ్యూనిస్టులు ప్రాణాలు అర్పించి,స్త్రీల




హక్కులకు,విద్యార్థుల కోసం,యువజనుల కోసం,రైతులు,రైతు కూలీలు ఉద్యోగులు,కార్మికుల కోసం,కనీస వేతనాల కోసం అనేక పోరాటాలు చేసిందని,వేములవాడ ప్రాంతంలో ఎస్సీల పట్టాలు రద్దుచేసినవి వెంటనే ఇవ్వాలని, తిప్పాపురం బుడిది కుంటలో రైతుల జాగలు గుంజుకున్నటువంటివి రైతులకు తిరిగి ఇవ్వాలని పేర్కొన్నారు. మర్రిపెల్లిలో రైతుల బ్లాక్ లో పెట్టారని రైతులకు ఇవ్వాలని, మర్రిమడ్ల కొండం చెరువులో పోడు చేసుకుంటున్న రైతులకు పట్టాలు అవ్వాలన్నారు. కేసులు ఎత్తివేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని,డబల్ బెడ్రూం లు ఇవ్వాలి,స్థలం ఉన్నవారికి 5.50 లక్షలు ఏంటి నిర్మాణానికి ఇవ్వాలని,నూతన రేషన్ కార్డులు ఇవ్వాలి,బీజేపీ ప్రభుత్వం తెచ్చిన రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలి,44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలి,విదేశీ నల్లధనం తెచ్చి ప్రతి మనిషి అకౌంట్లో వేస్తానన్న 15 లక్ష లు మాట నిలబెట్టుకోవాలి,బ్యాంక్, ఎల్ ఐ సి, సింగరేణి,ఉక్కు ఫ్యాక్టరీ,రైల్వే, విమానయా నం ప్రభుత్వరంగం లోనే కొనసాగాలని అన్నారు.కోట్లాది ఉద్యోగాలు,ఇండ్లు ఇస్తామన్న మాటని,నిత్యావసర ధరలు నియంత్రణ, జిఎస్టీ ఉపసంహరణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అజ్జ.వేణు,కె.వి.అనసూర్య,దుంద్రపెల్లి. రవీందర్,యెల్ల.దేవరాజ్,శ్రీరామల.నర్సయ్య,పంద ంల. మల్లేశం,గాజుల. వజ్రవ్వ,కోరేపు.క్రాంతి,క ోరేపు.శ్రీను,పెరిక. మనితేజ,రామయ్య,తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

# గడ్డపై ఎర్ర జెండాకు వందేళ్లు

**- త్యాగాల, పోరాటాలచరిత్ర గల పార్టీ సిపిఐ - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని, మనిషిని మనిషి దోపిడి చేయని సమసమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని పునరుద్ఘాటించారు. సిపిఐ 100 వ ఆవిర్భావ వార్షికోత్సవాల సందర్భంగా కరీంనగర్ మండలంలోని గుంటూరు పల్లె గ్రామములో ఏర్పాటు చేసిన పార్టీ పథకాన్ని సాయి వేణి రాయమల్లు, బొమ్మకల్ చౌరస్తా ( కాల్వ నరసయ్య విగ్రహం వద్ద ) ఏర్పాటు చేసిన జెండాను కాల్వ శ్రీనివాస్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లడుతూ కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టులకే ఉంది అన్నారు. దేశ స్వాతంత్ర్య కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు. అప్పటి రజాకార్ల, భూస్వాముల, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దొరలను, దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టి లక్షలాది ఎకరాల భూమిని పంచి బాంచన్ దొర నీకాల్మోకుత అని బతికే బడుగు బలహీన జీవులు బందూకులు పట్టించి గెరిల్లా రైతాంగ పోరాటం నడిపించిన చరిత్ర సీపీఐదన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజా హక్కుల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. 100 ఏండ్ల సుధీర్ఘ ప్రస్తానంలో సిపిఐ నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మికవర్గానికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టిట్టామని, ఎందరో అమరవీరులు నేలకొరిగారని, మరెందరో ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారి ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని కోరారు. ఉద్యమాలు నిర్వహించి నిర్మాణపరంగా గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసే విషయంలో ప్రతి కార్యకర్త కృషిమరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్,నలవాల సదానందం, కరీంనగర్ మండల కార్యదర్శి సాయి వేణి రాజమల్లు, బొమ్మకల్ కార్యదర్శి కాల శ్రీనివాస్ యాదవ్, తంగెళ్ల సంపత్, సదయ్య, కే సతీష్, కే కొమురయ్య, సిహెచ్ మల్లయ్య, కే నర్సయ్య, ఏం భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం బస్సు షెల్టర్ నిర్మాణం

**- బస్ షెల్టర్ కోసం ముందుకొచ్చి నిర్మించిన దాత బామండ్ల పల్లి శివన్న**

**- ప్రారంభించిన ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపెల్లి శివాజీ**

**సూర్య, ఇల్లందకుంట**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలలో తాత్కాలిక బస్ షెల్టర్ లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని అంకుశపూర్ గ్రామానికి చెందిన భామండ్ల పల్లి శివన్న తన తండ్రిగారైనటువంటి భామండ్లపల్లి మహాలింగం జ్ఞాపకార్థం జమ్మికుంట మండలంలో పాపయ్యపల్లి మడిపల్లి గ్రామాలలో రెండు బస్ షెల్టర్లు, ఇల్లందకుంట మండల కేంద్రంలో గల శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ఒకటి శ్రీరాములపల్లి గ్రామంలో ఒకటి, రెండు బస్ షెల్టర్లు నిర్మాణం చేసి గురువారం ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపెల్లి శివాజీ, రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, కరీంనగర్ జిల్లా ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇంగిలే రామారావు తో కలిసి ప్రారంభించారు మండల కేంద్రానికి వచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు శెట్టిపల్లి శివాజీ మొదట ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామిని ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్ వరంగల్ జిల్లా ముఖ్య సలహాదారుడు కుడ్లే మనోహర్ రావు లతో కలిసి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారి ఆశీర్వచనం చేసి శేష వస్త్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు రాష్ట్ర నాయకులు అదర్ సండే నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు ఇరువాల శ్రీనివాస్, ఆరే సంక్షేమ సంఘం నాయకులు వీరన్న, లక్ష్మయ్య, రాజు, వెంకటేశ్వర్లు, రాజు, ప్రభాకర్, సంతాజీ, సుధాకర్, రామారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ కృష్ణయ్య సన్మానించిన బీసీ జేపసీ నాయకులు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

బీసీల ఉద్యమకారుడు జాతీయ హెూదా కలిగిన ఏకగ్రీవంగా రాజ్యసభ హెూదా తో మొదటిసా రిగా హైదరాబాద్ కు విచ్చేసిన టువంటి ఆర్ కృష్ణయ్యని చేసి కెశిపెద్ది శ్రీధర్ రాజు , రాచమల్ల రాజిరెడ్డి, దొగ్గలి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క, శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం వారితో బిసి కుల గణన, మహిళలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ , రిజర్వేషన్లపై చర్చించి రాజ్యసభలో ఆమోదం అయ్యేటట్లు చూడాలని వారికి విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర కార్యసమితి సభ్యురాలిగా గంట కిరణ్మయి

**సూర్య, కరీంనగర్ టౌన్**

ఆఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 43వ రాష్ట్ర మహాస భలు 23,24,25 తేదీలలో సిద్దిపేట లో నిర్వహించు కోవడం జరిగింది. ఈ యొక్క రాష్ట్ర మహాసభలలో అనేక రకాల విద్యారంగ, సామాజిక సమస్యల పైన అనేక తీర్మానాలు చేయడం జరిగింది. అనంతరం 2024-25 కి సంబంధించిన ఏబీవీపీ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి ప్రకటించడం జరిగింది. ఈ యొక్క నూతన కార్యవర్గం లో శాతవాహన యూనివర్సిటీలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న గంట కిరణ్మయినీ రాష్ట్ర కర్యసమితి సభ్యురాలిగా నియమి ంచారు. వీరు గతంలో జోనల్ జోనల్ ఇన్చార్జిగా నగర కార్య దర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంట కిరణ్మయి మాట్లాడుతూ నన్ను నమ్మి రాష్ట్ర శాఖలో స్థానం కల్పించి రాష్ట్ర కర్యసమితి సభ్యురాలిగా ఎన్నుకున్న రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే అనునిత్యం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను అని అన్నారు. గంట కిరణ్మయి ఎన్నిక పట్ల కరీంనగర్ విభాగ్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.



# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్.. ప్రతి కుటుంబానికి ధీమా.

**- బాధిత కుటుంబానికి శ్రీరామ్ చెక్కు అందజేసిన ఏజీఎం సురేష్.**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొని వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్థిక భద్రత కల్పిస్తూ ధీమాగా ఉంటుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఏజీఎం అట్ల సురేష్, మాజీ సర్పంచులు ఓరుగంటి కొమురయ్య గౌడ్, శ్రీపతి మొగిలయ్య గౌడ్ లు అన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్ద రాతుపల్లి గ్రామానికి చెందిన కత్తుల మల్లయ్య స్థానిక కంపెనీ ఏజెంట్ బుర్ర శ్రీలత చిరంజీవి, డెవలప్మెంట్ ఆఫీసర్ బాలే శివప్రసాద్, మేనేజర్ బుర్ర అఖిల్ ల వద్ద గత 11 నెలల క్రితం రూ 30 వేల పాలసీ తీసుకున్నారు. కాగా గత రెండు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని భార్య నామిని కత్తుల శ్రీలత కు రూ 5 లక్షల 37 వేల 448(5,37,444) రూపాయల శ్రీరామ్ భీమా చెక్కును స్థానిక మాజీ ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబంలో సంపాదించే వ్యక్తి అనుకోకుండా మృతిచెందితే ఆ కుటుంబం వీధిన పడకుండా లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్థికంగా కాపాడుతుందన్నారు. పాలసీ కట్టిన వారికి ప్రమాదము జరగకుండా ఉంటే కట్టిన డబ్బులకు వడ్డీ, బోనస్ కలిపి వస్తాయని వెల్లడించారు. ప్రతి వ్యక్తి జీవిత బీమా పాలసీ చేయించుకుంటే ఆ కుటుంబానికి ఇన్సూరెన్స్ పాలసీ ఆపత్కాలంలో కొండంత అండగా నిలుస్తుందన్నారు. జీవిత బీమా లో వ్యక్తి పాలసీ తీసుకుంటే ఒకవేళ అనివార్య కారణాలవల్ల ఆయన మృతి చెందితే అతనిని తీసుకురాలేక పోవచ్చు కానీ ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా ఇన్సూరెన్స్ ద్వారానే లభిస్తుందన్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ గ్రామానికి చెందిన మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా నామినీకి రూ ఐదు లక్షల రూపాయలు బీమా అందజేయడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం అట్ల సురేష్, మాజీ సర్పంచులు ఓరుగంటి కొమురయ్య గౌడ్, శ్రీపతి మొగిలయ్య గౌడ్, డి ఎం ఏ వెంకట్రాజం, మేనేజర్లు బాలసాని సతీష్, బుర్ర అఖిల్, డెవలప్మెంట్ ఆఫీసర్లు బాలే శివప్రసాద్, జనగామ రవీందర్, వడ్లకొండ వివేక్, గట్టు శ్రీధర్, నాయకులు బొజ్జం దుర్గయ్య, మహేష్, రవీందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిపిఐ వంద సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- బోయిని తిరుపతి సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి**

**సూర్య, తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరించినారు. అనంతరం బోయిని తిరుపతి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వంద సంవత్సరాలలో అడుగుపెడుతున్న



సందర్భంగా మండలంలోని మొగిలిపాలెం పర్లపల్లి కొత్తపెల్లి పోలంపల్లి ఇంద్రనగర్ నుస్తులాపూర్ గ్రామాలలో గ్రామ శాఖ కార్యదర్శుల ఆధ్వర్యం లో పార్టీ జెండాలు ఎగరవేయడం జరిగింది. డిసెంబర్ 26 1925 కాన్పూర్ నగరంలో సిపిఐ పార్టీ ఆవిర్భవించింది నేటికీ తొంబైతొమ్మిది సంవత్సరాల పూర్తి చేసుకొని వందవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఘనంగా జెండా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి మండల కార్యదర్శి బోయిని తిరుపతి సహాయ కార్యదర్శులు పిట్టల శ్రీనివాసు సూరం మల్లేశం మొగిలిపాలెం గ్రామ శాఖ కార్యదర్శి కాంతాల తిరుపతిరెడ్డి పర్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి గూడెం రమేష్ కొత్తపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పార్నంది రాజకుమార్ ఇంద్రనగర్ గ్రామ శాఖ కార్యదర్శి గంగిపల్లి శంకర్ నాయకులు కొలిపాక రమేష్ లక్ష్మణ్ క్రాంతి కుమార్ ముత్త యేళ్ళస్వామి కనకం మొండయ్య మర్రి కొమరయ్య సరంగం రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మరింత నిబద్ధత, కృతనిశ్చయంతో ప్రజలకు సేవ చేస్తా

## - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మరింత నిబద్ధత కృత నిశ్చయంతో ప్రజలకు నిరంతరం సేవ చేస్తానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. తన నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తానని, తన జన్మదినం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్నానని తెలిపారు. గురువారం వెలిచాల రాజేందర్రావు మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధి కోసం శాయశక్తుల పాటుపడతానని, ఇదే తన ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు చెప్పారు. ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు సన్నిహితులు జర్నలిస్టు మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ యొక్క శుభాకాంక్షలు, ప్రేమ అభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ప్రజలు చూపిస్తున్న అభిమానము అండదండలతో మరింత రెట్టింపు ఉత్సాహంతో ప్రజాసేవకు పునరాంకితమవు తానని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్ప శక్తిని మరింత రెట్టింపుగా ఇవ్వాలని, ఆ భగవంతుని కోరుకుంటున్నాను అని తెలిపారు. నిరంతరం



ప్రజల సేవలను తరిస్తానని, తన తండ్రి జగపతిరావు లక్ష్యసాధనకు అహర్నిశలు పాటుపడతానని రాజేందర్రావు పేర్కొన్నారు. తన తండ్రి అడుగుజాడల్లో నిరంతరం ముందుకు సాగుతున్నానని తెలిపారు. తన జన్మదినం సందర్భంగా వేడుకలు నిర్వహించిన ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, సన్నిహితులు అభిమానులకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. కరీంనగర్ ను ముందు పెన్నడలేని విధంగా అభివృద్ధి చేయడంలో తాను ప్రత్యేక దృష్టిసారిస్తానని రాజేందర్ రావు హామీ ఇచ్చారు.



# ప్రభుత్వంలో వేం నరేందర్ రెడ్డి కీలక పాత్ర

## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

## - ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సిఎం ప్రజా వ్యవహారాలు చూసే వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా నగరంలోని మార్కెట్ రోడ్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కోసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వానికి మంచి సలహాలు సూచనలు చేస్తూ ప్రభుత్వాన్ని మరింత ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్న వేం నరేందర్ రెడ్డికి భగవంతుడు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకుడు దన్న సింగ్,ఎండి తాజ్,ఎండి చాంద్,జీడి రమేష్,పెద్దిగారి తిరుపతి,మూల జైపాల్,మిరాజ్, శేహెన్న,షబానా మహమ్మద్,మాసుం ఖాన్,ఊరడి లత, ముల్కల కవిత,జ్యోతి రెడ్డి,అశ్రఫ్,బషీర్,ఎల్లారెడ్డి,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల పూజా ముగింపు మహోత్సవం

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం మండల పూజా మహోత్సవం కన్నుల పండుగ జరిగింది నవంబర్ 16 నుండి 41 రోజులపాటు శబరిమలలో జరిగిన విధంగా. ఆలయంలో ప్రతి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు ముగింపు సందర్భంగా గురువారం ఉదయం నుండి ఆలయ అర్చకులు గొడవర్తి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో కలశ పూజ బలిహరణం లక్ష్మీ గణపతి హెూమము స్వామివారికి కలశాలతో నవ విధాభిషేకాలు అలంకరణ ప్రధాన హారతి తో పాటు తీర్థప్రసాదాలు అందించారు అనంతరం మండల పూజా ముగింపుకు సూచికగా ధ్వజావరోహణం కార్యక్రమాన్ని జరిపారు భక్తులందరికీ భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ వేడుకల్లో వందలాది మంది అయ్యప్ప మాలదారులతోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఆలయ కమిటీ సభ్యులు సిరిమల్లె జయేందర్ ఏ రాజేంద్ర ప్రసాద్ మావిడాల మనోహర్ వీర్రాజు జగదీశ్వర్ ప్రతాపరెడ్డి అనుమాస రాజేందర్ అడువల శ్రీధర్ మురళి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



# తండ్రి జ్ఞాపకార్థం బస్సు షెల్టర్ నిర్మాణం

## - బస్ షెల్టర్ కోసం ముందుకొచ్చి నిర్మించిన దాత బామండ్ల పల్లి శివన్న

## - ప్రారంభించిన ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపెల్లి శివాజీ

**సూర్య, ఇల్లందకుంట**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలలో తాత్కాలిక బస్ షెల్టర్ లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని అంకుశపూర్ గ్రామానికి చెందిన భామండ్ల పల్లి శివన్న తన తండ్రిగారైనటువంటి భామండ్లపల్లి మహాలింగం జ్ఞాపకార్థం జమ్మికుంట మండలంలో పాపయ్యపల్లి మడిపల్లి గ్రామాలలో రెండు బస్ షెల్టర్లు, ఇల్లందకుంట మండల కేంద్రంలో గల శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ఒకటి శ్రీరాములపల్లి గ్రామంలో ఒకటి, రెండు బస్ షెల్టర్లు నిర్మాణం చేసి గురువారం ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపెల్లి శివాజీ, రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, కరీంనగర్ జిల్లా ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇంగిలే రామారావు తో కలిసి ప్రారంభించారు మండల కేంద్రానికి వచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు శెట్టిపల్లి శివాజీ మొదట ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామిని ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్ వరంగల్ జిల్లా ముఖ్య సలహాదారుడు కుడ్లే మనోహర్ రావు లతో కలిసి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారి ఆశీర్వచనం చేసి శేష వస్త్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు రాష్ట్ర నాయకులు అదర్ సండే నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు ఇరువాల శ్రీనివాస్, ఆరే సంక్షేమ సంఘం నాయకులు వీరన్న, లక్ష్మయ్య, రాజు, వెంకటేశ్వర్లు, రాజు, ప్రభాకర్, సంతాజీ, సుధాకర్, రామారావు, రవి తదితరులు పాల్గొన్నారు.



# సిఎం కప్ హాకీ పోటీలకు ఎంపికైన హుజురాబాద్ క్రీడాకారులు

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 27 నుండి హైదరాబాద్ లోనీ గచ్చిబౌలి స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి సిఎం కప్ హాకీ పోటీలకు హుజురాబాద్ పట్టణం నుండి 8 మంది హాకీ క్రీడాకారులు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో కరీంనగర్ జిల్లా జట్టు తరపున వీరు పాల్గొననున్నారు. ఎంపికైన క్రీడాకారుల్లో పల్లపు సాంబరాజు, మోతపోతుల వినయ్, మోతపోతుల వినీత్, మోతపోతుల విపుల్, మ్యాదరబోయిన పవన్, ఐత ఆదిత్య, సాయి మణి, పోలు రాజ్ కుమార్, సారబుడ్ల సాయి మిథున్ రెడ్డి లు ఉన్నారు. 8 మంది పార్టీ క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపిక పోవడం పట్ల హాకీ క్లబ్ శాశ్వత సభ్యులు తోట రాజేంద్రప్రసాద్, జిల్లా నాయకులు బండ శ్రీనివాస్, అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, క్రీడాకారులు తాళ్లపల్లి శ్రీనివాస్, చింత శ్రీనివాస్, భూసారపు శంకర్, ఉమామహేశ్వర్, శ్రీనివాస్ లు హర్షం వ్యక్తం చేశారు.




# క్రికెట్ జెర్సీని అందజేసిన కాసారపు శ్రీనివాస్ గౌడ్

**సూర్య కొత్తపల్లి**

బొమ్మకల్ జరుగుతున్న సీఎం కప్ క్రీడలకు మల్కాపూర్ గ్రామం తరపున హాజరు కానున్న క్రికెట్ జట్టుకు కాసారపు శ్రీనివాస్ గౌడ్ జెర్సీలను అందజేశారు .ఈ సందర్భంగా క్రీడాకారులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్ కృష్ణయ్య సన్మానించిన బీసీ జేఏసీ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బీసీల ఉద్యమకారుడు జాతీయ హెూదా కలిగిన ఏకగ్రీవంగా రాజ్యసభ హెూదా తో మొదటిసారిగా హైదరాబాద్ కు విచ్చేసిన టువంటి ఆర్ కృష్ణయ్యని చేసి కెశిపెద్ది శ్రీధర్ రాజు , రాచమల్ల రాజిరెడ్డి, దొగ్గలి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క, శాలువాతో సన్మానించడం జరిగింది.అనంతరం వారితో బిసి కుల గణన, మహిళలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ , రిజర్వేషన్లపై చర్చించి రాజ్యసభలో ఆమోదం అయ్యేటట్లు చూడాలని వారికి విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర కార్యసమితి సభ్యురాలిగా గంట కిరణ్మయి

**సూర్య కరీంనగర్ టౌన్**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 43వ రాష్ట్ర మహాసభలు 23,24,25 తేదీలలో సిద్దిపేట లో నిర్వహించుకోవడం జరిగింది.ఈ యొక్క రాష్ట్ర మహాసభలలో అనేక రకాల విద్యారంగ, సామాజిక సమస్యల పైన అనేక తీర్మానాలు చేయడం జరిగింది. అనంతరం 2024-25 కి సంబంధించిన ఏబీవీపీ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి ప్రకటించడం జరిగింది. ఈ యొక్క నూతన కార్యవర్గం లో శాతవాహన యూనివర్సిటీలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న గంట కిరణ్మయినీ రాష్ట్ర కర్యసమితి సభ్యురాలిగా నియమించారు. వీరు గతంలో జోనల్ జోనల్ ఇన్చార్జిగా నగర కార్య దర్శిగా బాధ్యతలు నిర్వహించారు.ఈ సందర్భంగా గంట కిరణ్మయి మాట్లాడుతూ నన్ను నమ్మి రాష్ట్ర శాఖలో స్థానం కల్పించి రాష్ట్ర కర్యసమితి సభ్యురాలిగా ఎన్నుకున్న రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలియజేసారు.అలాగే అనునిత్యం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను అని అన్నారు.గంట కిరణ్మయి ఎన్నిక పట్ల కరీంనగర్ విభాగ్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా కరీంనగర్ జిల్లా వాసి అలివేలి రాజు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సిద్దిపేట లో జరిగిన అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 43 రాష్ట్ర మహాసభల్లో కరీంనగర్ జిల్లా శంకరపట్నం కు చెందిన అలివేలి రాజు ను రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు . ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి 2025 సంవత్సరానికి గాను ఇట్టి మహాసభలో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు. ఉస్మానియ యూనివర్సిటీకి చెందిన విద్యార్థి నాయకుడు అలివేలి రాజు కి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా నియమితులు కావడం పట్ల కరీంనగర్ జిల్లా ఏబీవీపీ శ్రేణులు తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైన అలివేలి రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల పై ,విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తగిన కార్యాచరణతో ఉద్యమాలు చేపడతామన్నారు. నాపై నమ్మకంతో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఏబీవీపీ రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఏబీవీపీ బలోపేతానికి శాయ శక్తుల తగిన కృషి చేస్తానని తెలిపారు.

# గుండెపోటుతో ఈపి ఆపరేటర్ మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో పనిచేసే ఈపి ఆపరేటర్ అనపర్తి రాజయ్య గుండెపోటు తో మృతి చెందారు. మృతునికి భార్య స్రవంతి, కుమార్తెలు సిరి చందన, శివాని లు కలరు. మృతుడి స్వగ్రామం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం కల్లెడ గ్రామం. ఆయన మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం వెళ్లబుచ్చారు.